In tirupathi, Venkateswara’s temple Mlechhas will sing and dance.

Garudhadwajam will moves to many directions; sings and dances amazingly.

172.కోమటి వారెల్ల కుల భ్రష్టులయ్యేరు గొప్ప పట్నాల్ కొల్ల బొయ్యీనిమా

క్షేమము లేకను పాంచానకులబుధులు పామరులై యూళ్ళు తిరిగేరుమా

Komati caste people will decline, great cities will get plundered.

Without safety, Panchananam people wanders places like others.

173.దొడ్డైన తిరుమల దోపిళ్ళ బొయ్యీని ఉండే దేశము వలస బొయ్యీనిమా

శ్రద్ధ సేయని ముండమోపుల నెల్లను బట్టి మునిమడుగులో దోసీనిమా

Great Tirumala gets robbed; ‘Unde’ country will be migrated.

Widows who do not pray God, will be thrown into fire pits.

174.కురుకొండలో నున్న హనుమంతరాయుడు కోపముతోడను పెరిగీనిమా

ధరణికి నాల్గు తాటిమాకుల పొడవు నరుల కంటికి కానిపించీనిమా

God Anjeneya increases along with anger in Kurukonda.

For ground, He is visible as height of 4 palm trees to people.

175.ఆలాగె చిరంజీవి చలిచెర్ల చెంతను ఆంజనేయుడు గానుపించీనిమా

వాలలాడుచు ముక్కంటిలోపలను వింతలతో తరలి వచ్చీనిమా

176.కాశీలో గంగా స్నానము జేసేరు కార్యములెల్ల గల్గీనిమా

నాసికాగ్రమందు చూచేటి వారికి వ్యాసుల దర్శన మయ్యీనిమా

People take bath in Kasi, wishes comes to happen.

Who look from edge of nose can see Veda Vyasa.

177.గంగాధరుని దర్శనానికి వచ్చేరు గంగ యమునలు ఉప్పొంగీనిమా

తుంగబద్ర తీరమున త్రిమూర్తులు గూడి శృంగారమును భాషించేరుమా

Comes to pray Lord Shiva on banks of ganga, Ganga & Yamuna will flood.

On banks of River Tungabadra, Three Gods will meet and talk.

178.ఓరుగంటిలోను ద్రవ్యము దీసేరు విశ్వనాథుని పూజించేరుమా

వారణాశిలోను విశ్వనాథుని పూజ వారిజనాభుడు చేసేనిమా

In Oruganti, Dravyam will be taken; prayers offered to Lord Viswanatha.

At Varanasi, Lord Viswanatha is praised by Him

179.అగరాని కొచ్చీని అగుమీరు పూచీని ఆకాశము ఎర్ర నయ్యీనిమా

రారా నగరి వారు రమ్యంబుగను మేలు రాజ్యము వారికి ఇచ్చేరుమా

Gives guarantee by coming to Agaram; Sky becomes Red.

‘RaRa’ city people charmingly gives good kingdom to them.

180.అగరములో మూడు శంఖాల ద్రవ్యము ఆర్థితోడ దీసి యిచ్చేరుమా

సాగర శయనుడు సరసిజముఖి గూడి సంతోషముతోడ నుండేరుమా

In Agaram, huge Dravyam (30,00,00,000) will be taken on wish.
Ocean Dweller with Lotus face filled with happiness.

181.కటకములో బహు ద్రవ్యమున్నది దాని కమలనాభుడు తీయించీనిమా

ప్రకటము జేసి యా రాజ్యమున ద్రవ్యము భక్తుల చేత దీయించీనిమా

Huge dravyam exists in Katakam, will be taken out by Lord Vishnu.
Dravyam will be taken out by devotees in that kingdom, by announcement.

182.చెంగలించి పాల గుండము లోపల చెన్న బసవడు వేగ బుట్టీనిమా

గంగ యమునలు పొంగిన వెనుకను గంగ పుత్రుని వద్ద కొచ్చీనిమా

Closely Chennabasavanna too take birth hurriedly in Palagundam.
After floods of Ganga & Yamuna, reaches Gangaputra.

183.సుబ్బరాయుని వద్ద శుభవార్త బలికేరు మబ్బు మాయలన్ని మడిసీనిమా

దబ్బర వారిని తల దునిమి వేసేరు ధర్మాత్ముల రక్షించేరుమా

With Subbaraya speaks good news, ignorance will be cleared.
Cheaters will be thrown away, Righteous people are saved.

184.కేశవుని స్మరణ చేసిన వారెల్ల వసుధలోపల నిల్చియుండేరుమా

పాశుపతాస్త్రము చేత బట్టుకొని భానుమండలపతి వచ్చీనిమా

Who prays to god will stay on earth.
With Pasupatastra comes the Lord of Sky.

185.వనితలు పురుషులు వహ్నిలో నుండేరు వసుధపై కను వృష్టి గురిసీనిమా

సనక సనంద సనత్కుమారులు సర్వోత్తములు వెంబడించేరుమ్మా

Women and Men will be in heat, on earth variant rains will fall.
Sanaka Sananda Sanatkumaras and Pure men will follow.

186.పటు వేషదారుడై వారిజనాభుడు వచ్చి చల్లంచెర్ల చొచ్చీనిమా

అటుమీద నా యూరి ప్రజలెల్ల చూడంగ నాడనే అదృశ్యమయ్యేనుమా

Dressed smartly, He goes to Chelamcherla.
As those people while looking Him, disappear there itself.

187.పద్మసంభవుడు పల్కిన భవిష్యము పద్మ పురాణమున నుండీనిమా

పద్మనాభుని తావు పద్మసంభవువల్ల పద్మనాభుని మహిమ లుండీనిమా

Buddhist monk, Riponche's (Padmasambava) prophecies are in Padmapuranam.
Lord's place because of Monk Padmasambava, miracles of Lord exists.

188.నారాయణాస్త్రము నారి యెక్కించీని నలువంక గుణధ్వని జేసీనిమా

క్రూరులయిన వారి కులమెల్ల నణచీని గో బ్రహ్మణుల కరునించీనిమా

Lady aims Narayanastram, sounds emerge on all four sides.
Cruel people caste will perish, Cow Brahmins gets graced.

189.మధుర మీనాక్షమ్మ మాట్లాడుచుండీని మహి నద్భుతంబులు పుట్టీనిమా

మధుసూదనస్వామి మహిమచే భువిలోన మాయవాదు లణగిపొయ్యేరుమా

Goddess Madhura Meenakshi will be speaking, Miracles happen on earth.

Because of Madhusudana swamy preachings, fools will annexed on earth.

190.కొల్లాపురము వద్ద కొడమూరు ధనము కోట్లు డెబ్బైరెండు దీసేరుమా

కల్ల మాటాలుగావు పాండురాజుచేత కల ధనమంత బుచ్చుకొనియేరుమా

Near Kollapuram, Kodumuru dhanam 72 crores is taken out.
True words are these; By Panduraja dhanam will be distributed.

191.బాటల మల్లికార్జునస్వామి సన్నిధిలో బంగారు పరిగెలు బోసేరుమా

అటనుండి బెల్లము కొండకు వచ్చియు అరయై కోట్ల ద్రవ్యం దీసేరుమా

In dwell of Batala Mallikarjuna Swamy, golden things are given.
From there comes to Bellamkonda and takes out 60 crores dravyam.

192.అంగజహరుడైన మల్లికార్జునుడు అప్పుడు తాను మాట్లాడేనుమా

గంగా యమునా సరస్వతులు మూడుప్పొంగి శృంగారముగ సంతసించేనుమా

Arrogance destroyer Sri Mallikarjuna will speaks then.
Ganga, Yamuna and Saraswathi will flow in happiness.

193.అంబ భ్రమరాంబ ఆకలి దీరగ ఆవులపా లారగించీనిమా

అంబుదములు చూచి ఆవులు అరచీని ఆకాశమున గుబులు పుట్టీనిమా

Amba Brahmaramba because of hunger drinks cow milk.
Looking at clouds cattle mourns; and bad things occur in sky.

194.చాంద్రాయణము మరి వచ్చిన తరువాత చంద్రగుప్త హరి వచ్చీనిమా

ఇంద్రుడు శ్రీహరిని జూడును వచ్చీని ఇష్టార్థము కొంచుబొయ్యీనిమా

When path of moon comes again, King Chandragupta will come.
Indra comes to see Lord Hari, takes as he wishes.

195.ఆనందగురు వచట ద్రవ్యము దీయించి అన్నదానములు చేయించేనిమా

ఆనందములచేత రాచయ్యదగ్గర అర్ధమంతయు దీయిచేరుమా

Anandaguru takes out dravyam there and performs Annadanam.
With happiness, He takes out dravyam near Rachaiah.

196.ఆదరించాల ఆదికేశవులు ఆద్రవ్యమంత దీయించీనిమా

పాతాలగంగలో నీళ్ళింకిపొయ్యేని భూతలంబు మంట లెగసీనిమా

There Lord Adikesava takes out all that dravyam.
Water dries up in Patalaganga, and Fire pours out on earth.

197.చంద్రగుప్తరాజు శాపవిముక్తుడై జయహరునిజూచి తా బొగిడీనిమా

ఇంద్రాద్రి సురలకు వందనాలు జేసి ఇందిరేశుని కృప బొందీనిమా

Chandragupta King after saved from curse, praises the Lord.
Bowing to Indra and other gods, gets grace of the Lord.

198.గోల్కొండ మీదను బంగారు కోమలి కొండెక్కి కూతలు పెట్టీనిమా

మాల బోయలు గూడి ముష్టియుద్ధము చేత మహానంది పంపున మడిసేరుమా

On Golconda, a golden peacock will make sounds.
People will perish in Mahanandi war by fist fights.

199.బేరి కేశవుల బ్రోచే నిమిత్తమై బేతంచెర్లకు వారు వచ్చేరుమా

బేరుల బ్రోవను ప్రేమ కలిగినట్టి వీరవసంతుడు వచ్చీనిమా

To save Beri Kesava, to Bethamcherla they come.
To grace Beri, Kind soul Veera Vasanta will come.

200.బండీఅత్మకూరి భస్మమయిన మీదట కొండ తూర్పున పాదు పుట్టీనిమా

దండమన్నవార్ని దయతోను స్త్రీలను మండలపతి గౌరవించేనుమా

After Bandi Atmakur turns into ashes; to north of hill starts a disease.
The King respects the women and devotees with kindness.

201.గోల్కొండవద్దను గోవింద పురములో గో గర్భమున నరుడు పుట్టీనిమా

గోవులన్ని గూడి కలిభార మంటని గొల్లవాండ్లకు శివా లేక్కీనిమా

In Govindapuram near Golconda, from cow borns a man.
All the cattle destroy the shepherds as cause of kaliyuga.

202.గంగలో అస్థులు గయలోను పిండము సాంగముగా దెచ్చి పెట్టేరుమా

శృంగేరీలో నున్న శ్రీభారతీదేవి శ్రీహరి వెంబడి వచ్చీనిమా

In Ganga and Gaya, people with devotion mix ashes and pindams.
Sri Bharathi Devi of Sringeri comes along with Lord Sri Hari.

203.భారత కథలో మార్కండేయుడు మున్ను భవిష్యము బల్కి యుండీనిమా

మారజనకుండాది మండలపతియు మాపాలి భాగ్యమై వచ్చీనిమా

In Mahabharatam, Markendeya has spoken about future.
To save the holy people, Lord comes thee.

204.గోదావరి తీరవాసుల బిలిపించి గోదానములు బహు ఇచ్చేరుమా

ఆదరించి బ్రాహ్మలకు ననేక అగ్రహారము లర్ధి నిచ్చేరుమా

To Godavari bank people, cows are donated many.

Desired agraharams will be donated to brahmins.

205.సన్న వీరనాలు వాయనంబులతోను సర్వేశ్వరుడు తరలి వచ్చీనిమా

సన్నుతుల్ చేసేరు సకలమైనవారు సాష్టాంగ దండముల్ పెట్టేరుమా

With great sounds, the Lord starts to come.

Preparations are made, and followers will bow to Him.

206.ఆకాశ వీధిని రాకసి పంపులు కేకలు వేయుచు వచ్చేరుమా

చికాకు పరచుచు ద్రావిడు లందున లోకేశ్వరుడు వచ్చి పుట్టీనిమా

In sky routes devil wars comes with huge sounds.

Dravidas getting irritated, in that Lord Lokeswara comes to birth.

207.బిజనూరు సీమంత బ్రహ్మణుల కిచ్చేరు బెజవాడ కొంచుబొయ్యేరుమా

బిజనూరు సీమంత బ్రహ్మణుల కిచ్చేరు బెజవాడ ఆర్థితో నిచ్చేరుమా

Bijanur area is given to Brahmins, Bezawada is taken too.

Bijanur area is given to Brahmins, Bezawada given with wish.

208.ఆనందగురువుల వెంటబెట్టుకొని అహోబిలము జేర వచ్చేరుమా

ఆనందగురువుల అనుమతిచేతను అన్నసత్రము లచట గట్టేరుమా

Along with Anandagurus comes to Ahobilam,

With permission from Anandagurus, Annasatram is built there.

209.సేనాధిపతి యైన గుత్తి కేశవులను సేవకుని బిలువ నంపేరుమా

శ్రీనరసింహులు కొలువుకు రమ్మని శ్రీఘ్రముగ పిలువ నంపేరుమా

To call Gooty Kesava, Commander-in-chief, a servant will be sent.
To arrive to Lord Narashimha dwell, hurriedly call will be sent.

210.చాగలమర్రిలో ద్రవ్యము దీసేరు జాతి పెయ్యలతో చెండాడేరుమా

సాగరశయనుడు సప్తద్వీపంబులు సర్వోత్తముడు వచ్చి యేలీనిమా

Dravyam is taken out at Chagalamarri; Bad things done with cattle.
Ocean dweller, Holy soul comes to rule seven lands.

211.రాచూరు వద్దను రాజులు పుట్టేరు రాజననే వాండ్లు రాలేరుమా

యాచక వృత్తిలో ఆనెగొందివారు అతిధి వేషముల బొయ్యేరుమా

Kings are born near Rachuru, the kings will fall.
Anegondi people will go as in demise of servants.

212. ఆదవేణి లోను ఆశ్చర్య ధ్వని పుట్టి అతల కుతలము నయ్యీనిమా

వాదముతో నగళ్ళు గట్టి మీదట డంబుగా పురి గట్టు కొని యేలేరుమా

Amazing sound born in Adaveni, making all the people toggle.
Ceremonly builts hills, after builts fort and rules them.

213. ఆదవేణి నుండి తరలి వచ్చిన దండు అలగొండ తూర్పున మడిసీనిమా

ఆదవేణి సీమచట పేటయ్యీని ఆలాగె కందనూ రయ్యీనిమా

People coming from Adaveni, will perish on east of Alagonda.
Adaveni place will become city, also Kandanur too.

214.గుర్రాల జంపిన   కర్మలు దప్పవు గురునకు దుష్టాంత మయ్యీనిమా

పెంపులేకుండాను కందనూరు సీమ ఏహ్యాతత్వము అయ్యి పొయ్యీనిమా

Dogs kill Horses; can be visioned by Holy Preachers.
Without war, Kandanur area will become Vishnu tatvam.

215. కందనూరులోని ఏడేనుగుల ధ్వని గలిగి బల్ గలిబిలి అయ్యీనిమా

కందెనాలు వేసి ఆత్మకూరుకు వచ్చి కందనూరు సీమ గట్టేరుమా

In Kandanur, Sound of 7 elephants originates irritating there.
Coming to Atmakur, builts Kandanur fort there.

216.ఆనంద గురువుల హరి కలికి రాములు భానునందికి జేర వచ్చీనిమా

ఆనందములచేత ఆదికేశవులకు ఆశీర్వాదముల జేసేరుమా

Anandaguru's Lord, Ram of Kaliyuga comes to Bhanunandi.
With happiness blesses Adikesavulu.

217.నందనదనుడైన నారాయణస్వామి నంది మండలాని కొచ్చేనిమా

నందేల బ్రాహ్మణుల మేర విచారించి నందాపురం బపుడు గట్టేరుమా

Lord Narayanaswamy comes to Nandi Mandalam.
On wish of Nandyala Brahmins, bulits the Nandapuram.

218.నందపల్లెలోను బసవన్న కడుపులో నరులపెరిట కమ్మ లుండీనిమా

ముందటి కమ్మలోను వార్తలు విని మూర్చబొయ్యి నరులు మడిసేరుమా

In Nandepalli's Basavanna stomach, ear-rings exist with names of men.
On hearing news from front ear-ring, men get unconscious and perish.

219.నందేల అంతయు సుఖమున నుండీని నాణ్యము తోడుత వచ్చేరుమా

కందనూరు ఏటి వరదపాలు చేసి కాలువ దక్షిణ మొచ్చీనిమా

After taking out nanyamu at Nandyala, people their lives happily.
Kandanur river will flood and flow comes to southern direction.

220.కాని కులాలందు పింజారికులమందు గాలి గాబరలేక యుండీనిమా ,

కోయలసీమంత గొడవల పాలవును వినుకొండయు కొల్లబొయ్యీనిమా

Kouni and Pinjari caste people lives without any problems.
Koyala area will face troubles, Vinukonda will get plundered.

221.రామ ధర్మజస్వామి లంజ పోలూరిలో రామయ్యను పిలువ నంపేరుమా,

ప్రేమతో రుద్రాద్రి రామనుజంగార్ని పిలిపించి బహుప్రీతి చేసేరుమా

Rama dharmaja swamy in Lanjapoluru calls for Ramaiah.
With love, calls and serves to Rudradri Ramanujam.

222.వీరనరసిం హం వీరవసంతులు విశ్వాసమున తాము పాలించేరుమా

దూరదృ ష్టెరుగని దుర్మార్గులను పెంచి దురాత్ములను శిక్షించేరుమా

Ferocious King, Veera Vasanta with trust will rule them.
Eradicates men of no foresight, and punishes evil-doers.

223.పాంచాన కులమున భక్తులు బహుమంది పేరుగ వెంబడి వచ్చేరుమా

కంచి అహోబిలం ముందుండు వారికి కాంచన మిచ్చి రక్షించేరుమా

Many devotees of Panchananam caste will follow for namesake.
Gives gold to Kanchi, Ahobilam people and saves them.

224.కేతళ్ళూరిలో కూతలు పుట్టీని పాతకోట పట్న మయ్యీనిమా

ఆత్మకూరి వారు అడవి పాలయ్యేరు మోతుకూరి వారు మడసేరుమా

Cries heard in Kethalluri, old town will become new city.
Atmakur people leaves to forest, Mothukuri people perish.

225.అక్షయబహుల పక్షివాహనుని అధికారంపు తూని కిచ్చేరుమా

శిక్షించమని శత్రు సం హార మెల్లను సేనాధిపతితోను దెల్పీనిమా

On Akshaya bahula, part of power shall be given to Lord.
Says to punish all the enemies, with Commander-in-chief.

226.పచ్చల పల్లకి లోపల గూర్చుండి పద్మనాభుడు తరలి వచ్చీనిమా

ముచ్చటలాడుచు ముత్యాల డోలిలో లచ్చమ్మ గూర్చుండి వచ్చీనిమా

King comes by sitting in green palanquin.
Charmingly sitting in pearl basket, comes Queen Laxmamma.

227.గ్రామాలు పల్లెలు పట్నములన్నియు గ్రహపీడ చేత పాడయ్యీనిమా

కామము క్రోధము బహులం దయ్యీని కాసుకొరకు కలహ మయ్యీనిమా

Villages, Towns, Cities all suffer from influence of eclipses.
Lust, Anger will increase; Quarrels start for sake of money.

228.జలము లింకీని జగములు వణకీని జనులు కొందరు నష్ట మయ్యేరుమా

అలవిగాని దండు అర్ధము కొరకయి ఆనెగొంది జేర వచ్చేరుమా

Water dries up, Grounds shakes up; some people perish in it.
Useless crowds for wealth, starts migrating to Anegondi.

229.సరికొండయందున సంపదకొరకై ఆనెగొంది కొండ కొచ్చేరుమా

ముసల్మానులు కొందరు మృతి యయ్యేరు మొదటివాణ్ణి విరగగొట్టేరుమా

For sake of wealth of identical hills, comes to Anegondi hill.

Some Musalmans will die, and the first one will be broken.

230.అర్ఘాటు వారెల్ల అవనిలో మడిసేరు ఆరణి అధ్వాన్న మయ్యీనిమా

అరవ యెలమలెల్ల అడవిపాలయ్యేరు అలాగే కన్నాడు అయ్యీనిమా

False Gurus will vanish from earth: Worst whirlpools happen.

Tamil Yelamas leaves to forest, Kannadis too will.

231.ఏనుగ తలకాయ వాని కర్ణమున అగ్ని పొగ సెగ మంటలు వెడలీనిమా

గానుగ కులమెల్ల కరిగిపోక నిల్చి కన్నాడి కులనష్ట మయ్యీనిమా

In one place of Lord Ganesha, fire and smoke will happen.

Ganuga caste will survive; But not Kannadi caste.

232.వాలి భండారము సెలవు శ్రీఘ్రముగ వారిజనాభుడు ఇచ్చీనిమా

ఆలించి వాక్యాలు ఆదికేశవులు ఆ ద్రవ్యమంత దీయించీనిమా

Lord will give out hurry order on King Vali treasure.

On order, Adikesavulu will take out the treasure of Vali.

233.మున్నూరు వారెల్ల ముదముతో నుండేరు మొగలాయి దొరతనము లణగీనిమా

పెన్న యొడ్డున నుండుచేన్నూరు గ్రామము పెనుగొండ సీమకు జేరునుమా

Munnur people are filled with arrogance; Moghuls rule shall end.

Chennur on banks of Penna will reach to Penukonda area.

234.పర్వతములో నున్న నాజ్యోతి ప్రతిమ పకపక నగుచు మాట్లాడీనిమా

గర్వాంధుల నెల్ల ఖండించి వేయను కల్క్యవతారుడు వచ్చీనిమా

My charming idol in mountain will laugh loudly and speaks.

To eradicate arrogants, Kalki avatar is going to come.

235.కంచి గరుడ స్తంభం ఘటాన బెరిగీని కలిసి మింట హేతువు పుట్టీనిమా

కందూరికి వీరవసంతు డొచ్చీని కంపెనీ వారెల్ల గూలేరుమా

Kanchi garuda dwajam degrades increasingly, Omens occur in sky.

Veera Vasanta comes to Kandur, company people will fall.

236.తిరుపతికి తూర్పు చవుడు దిన్నెలలో ఆరునిలువుల గంగ పెరిగీనిమా

మేర జనుల జూచి రక్షించ బొయ్యీని మేర దప్పిన వార్ల మింగీనిమా

To the east of tirupathi, in Chowdudinne six measures of water increases.

Saves on righteous people and swallows the idiots.

237.రాజవీడుకు ఉత్తరం బొంది దిన్నెలో రావణ యుద్ధము లయ్యీనిమా

కంచికామాక్షమ్మ కన్నులం దుదకాలు కుంభాభిషేకముగ గురిసీనిమా

North of Rajaveedu, in Bondedinne, a huge war takes place.

From eyes of Goddess Kanchi Kamakshamma, water rolls hugely.

238. పన్నెండ్ల పుట్లన్ని గాజులు పగిలీని మొలపొడుగు రక్తము బారీనిమా

పృథివిలో దైవము లేడన్న వారెల్ల వడ్ల పొట్టు వలెను రాలేరుమా

Twelve heaps of bangles will break, blood will flow huge length.

Disbelievers in God will fall like husk of rice.

239.నీల గంగ ఒడ్డు బొయ్యాని నిమిషాన నిర్జరులు తల్లడించేరుమా

పాలేటి ఒడ్డున బంగారు స్తంభము భగవదాజ్ఞతోను నిలిపేరుమా

On disappeareance of Black water, in minute Gods get troubled.
On order of God, Golden pillar is eracted at banks of Paleti.

240.బంగారు పువ్వుల పాగ జుట్టుకొని పసుపు వస్త్రములు దొడిగేరుమా

మంగళగిరిజయు మంగలవాసుడు మహిమీద ప్రకాశమయ్యానిమా

Wearing turban of Golden flowers and Yellow clothes,
Goddess Mangala Girija and God Mangalavasa appear on earth.

241.మూలమ్మ ఔకులో మూన్నాళ్ళు ఊగీని మునిమడుగు దొపిళ్ళు బొయ్యానిమా

పాలరాయి వద్ద పణతుల బట్టేరు పానుగంటి కొంచుబొయ్యేరుమా

Mulamma in Owk will shake for 3 days, Munimadugu gets plundered.
Near Palarayi starts agriculture, goes to Panuganti.

242.పాణెములో పాణికేశ్వరుని సన్నిధిలో వీణానాదం వినపడీనిమా

వాణి జాహ్నవి దయ పాణికేశ్వరుడు వాసుదేవుని కొలువు జేసేనిమా

Voice of veena is heard in temple of Lord Panikeswara of Panem.
Lord Panikeswara will pray to Lord Vasudeva.

243.తేలు మీద గురుడు ప్రవేశమయితేను దేశాలన్నియు వారు గట్టేరుమా

వాలాయముగాను వర్షాలు గురిసీని వసుధలో పంటలు పండీనిమా

When Jupiter enters Scorpio, All countries will prepare war.
Truly rains fall regularly, and crops are grown on earth.

244. ఛప్పన్న దేశాల ప్రజలకు దెల్పను శుద్ధ విదియ సెలవు నిచ్చేరుమా

అప్పుడు అధములు యమలోకము జేరి అంతకుని చేత మెచ్చేరుమా

To people of below countries, every second day after new moon is given holiday.
Then sinners reach hell and judged by the God of Death.

245.భర్గుని వత్సరమున భాద్రపదమున భక్తకోటులు పిలువ నంపేరుమా

దుర్గ దేవతలని తోరణాలు గేట్టేరు దుర్జనులను తరిమి వేసేరుమా

On Bharguni nama year Bhadrapada month, all devotees are called for.
Forts and respective Goddess are worshipped; all the bad people are sent away.

246.నాగాము నన్నాళి గట్టినమీదట సెగనూరు గట్టుకొని యేలేరుమా

నగరాల వారెల్ల నాశన మయ్యేరు నాడేడుగములు నయ్యీనిమా

After setting up nagamu & nannali, Seganuru is built and ruled.
City civilization will vanish, they becomes hills with trees.

247.సిద్ధాపురము ముందు ప్రసిద్ధి కొచ్చీని సిద్ధులు నచ్చట గూడేరుమా

సిద్ధేశ్వరుని పూజలు సిద్ధులు చేసేరు సిద్ధము ఈ మాట జెరిగీనిమా

Siddapuram will become famous, Siddhas will gather there.
Siddhas there will pray to Lord Siddheswara; truly this will happen.

248.సిద్ధ పట్నానికి శ్రీరామధర్మజులు సేనలతో గూడి వచ్చేరుమా

సిద్ధాంత శిరోమణీయిన గురుస్వామి సిద్ధాంతము నిత్యమయ్యీనిమా

Sri Rama dharmaja will come to Siddapatnam along with force.
Guruswamy, a Siddantha Siromani, words will become true.

249.దండుకు మొనగాడు ధవళ శంఖచక్ర ధరుడు ధరతాపము మాంపీనిమా

మండల వంద్యుడు మహిత ప్రకాశుడు కుండల శయనుడు వచ్చీనిమా

Hero of Gods, Bearer of Shanka & Chakra, will decrease pain of earth.
Great king, Great Charmer, Omnipresent One is arriving.

250.ముండ్లపాటి వద్ద మునులెల్ల గూడేరు పెండ్లికొడుకు కచ్చటకు వచ్చీనిమా

గుండ్లెల్ల దేలిని బెండ్లెల్ల మునిగీనీ కుంభిని భారము అణగీనిమా

All saints will gather at Mundlapati, and Bridegroom will arrive there.
Stones float and sticks sink; Aquarius burden will settle.

251.హంసరూపముచేత హరి సంచరించేను సంశయము లెల్ల సమసీనిమా

కంసమర్దనుడు కమలాలయము వెడలి కలిదోశము లణచి వేసీనిమా

In the form of swan, Lord Hari will fly. All doubts are cleared.
Lord will leave his dwell to finish Kali Devil's effect.

252.సూర్యనంది వద్ద శోభన మయ్యాని సుజను లంద రచట కొచ్చేరుమా

కార్యాకార్యాలు ఘడియలో నయ్యాని కలిదోశము లణగి పొయ్యానిమా

Good things happen at Suryanandi, Good people will gather there.
All happenings happen in less time, and Kali effect will decline.

253.ధేనువు కొండల చాలా ద్రవ్య ముంది పంపు చేత ధనము దీసేరుమా

దానవ హరణుడు ఆమదల నగరములో ధనము లంత దీయించేనుమా

At Denuvukonda there is dravyam, with combat it is taken out.
The Lord in Amadala city takes out the wealth there.

254. నాగన్న యనియేటి ఐదేండ్ల బాలుడు నాలుగు వేదాల జదివీనిమా

బాగైన బనగానిపల్లెలోను వాడు భాగ్యముతో ఓలలాడీనిమా

A five year boy called Naganna, will study four vedas.
In modified Banaganapalli, he gets expert with grace.

255.బాపల మనుకొని గీపల మనుకొని వేదాలు పట్టుక తిరిగేరుమా

వేదాలు పుట్టిన తావు దెల్పమని బాపల బహుబాధ పెట్టేరుమా

Boasting of their Vedic knowledge, Brahmins roam to everywhere.
Brahmins are made to suffer badly questioning to speak on birth of Vedas.

256.చిత్రకటకంలో విచిత్రాలు పుట్టీని క్షత్రియ లనేవారు సమసేరుమా

మిత్ర ద్రోహులంత మీనాంతమునందు మేదినిలో నష్ట మయ్యేరుమా

Miracles happen in Chitrakatakam; those who are Kshatriyas will extinct.
Disloyal men by the end of Pisces will suffer on earth.

257.బేరి కోమట్లెల్ల జయమున నుండేరు పెద్దలు కొంద రుండేరుమా

ధరణి మీద ధర్మాత్ముల గుర్తెరిగి దయతోను చాల రక్షించేరుమా

Beri Komati caste people will live happily, some elders too.
Righteous people are identified and saved on this earth.

258.కోమటి రంగని రక్షించేరు చాల కోరిన కోర్కెల నిచ్చేరుమా

కడమ కోమట్లను ధూళిగ జేసేరు కొంచెమైన నిలువనియ్యరుమా

Komati Ranga will be saved and many wishes will be fulfilled.
None cares of other Komatis, none gives them respect.

259.భరతుని శాపముచేత శూద్రుల భాగ్యదేవత తొలగి పొయ్యేనిమా

నిరతము హరి గురుని ననమ్మిన శూద్రులు నిలిచేరు తక్కిన శూద్రులు నిల్గేరుమా

Due to curse of Bharata, Shudras happiness will leave.
Shudras who believe in Lord Hari will remain; the others perish.

260.గురులింగ జంగాలు గురుతు దెలియక గుడ్డి కుక్కలవలె మొరిగేరుమా

మొరిగి మొరిగి వారు వాదుకు రాకుంటె ఒరగ బెట్టి తలలు తరగేరుమా

Gurulinga Jangas without recognizing will bark like blind dogs,
Evenafter much barking when they don't settle, their heads are choped off.

261.శీలవంతుల బట్టి సిగలెల్ల ముడివేసి చింతకొమ్మల ప్రేలదీసేరుమా

శీలము పుట్టిన తావు దెల్పమని చింతమల్లెల పాలు చేసేరుమా

Good people are taken and hanged to the tree of banyan.
Questioning on way, how goodness is born they are left along with banyan flowers.

262.దాసుల మనుకొని గేసుల మనుకొని దండాలు పెట్టుచు తిరిగేరుమా

దండములు పుట్టిన తావు దెల్పు మని దాసుల బహు భాద పెట్టేరుమా

Thinking as followers, they roam helping others.
Questioning on way, how help is born followers are made to severe suffer.

263.నీమము దప్పిన నామధారు లెల్ల నీళ్ళ కన్నను పలుచ నయ్యేరుమా

సామజ వరుదుడు చనుదెంచునప్పుడు సందు గొందు లందు దూరేరుమా

Those who defer from right path are looked as common as water.
When Lord himself comes to answer, they run into pits and holes.

264.యల్లమ్మ కంచును మల్లమ్మ కంచును కల్లు మాంసము పెట్టి కుడిచేరుమా

కల్ల దేవతలను కొలిచేటి వారెల్ల నిల్వ పెరు లేక పొయ్యేరుమా

People will serve alcohol, meat for in the names like Yellamma, Mallamma gods.
People who worship false-gods go nameless.

265.ఘనమైన వజ్రాలు యాగంటి కొండను గాడి కంచుకముతో దెచ్చేరుమా

దినకర తేజుడు వజ్రాలు దీయించి దేవ బ్రహ్మణుల కిచ్చేరుమా

From Yagati hill, precious diamonds are brought in bronze cavity.
The Lord finds the diamonds and donates it to Deva Brahmins.

266.ముత్తలూరి వద్ద గూర్చుండి ముగ్గురు మూర్తుల ముచ్చట లాడేరుమా

గుత్తి దుర్గము జేరి గురుపూజ కాలాన కోటి ద్రవ్యము వారు ఇచ్చేరుమా

Near Muthuluru, Three Gods will assemble to talk.
Arrives Gooty Fort by Guru Pooja time and donates one crore dravyam there.

267.గురిగాను మూన్నాళ్ళు గుర్రము కొండలో కౌమార జోగులు వాలేరుమా

ధరణిలో కందర్ప కొండ గుహలోను తరణు లందు దాగియుండేరుమా

In Gurramkonda, with will Young Yogis comes there.
On earth, bright people will shelter in caves of Kandarpakonda.

268.కమ్మన్న పనులెల్ల గడియలో నయ్యాని నమ్మిన హరి యప్పు డొచ్చీనిమా

ముమ్మాటికి మాట నమ్మున్న వారికి ముకుందుడు భాగ్య మిచ్చీనిమా

To be happened will happen in hour of time; Lord Hari will come by that time.
Tuth it is, to save the believers Mukundha will come sure.

269.వేదాద్రి చూడను కోవెలకుంటకు వీర వసంతుడు వచ్చీనిమా

ఆదికేశవుని తాయెతు అందరు అప్పుడు ముంజేత గట్టేరుమా

To see vedadri, Veera Vasanta will come to Kovelakunta.

Then everyone will tie Adikesava's amulet to their wrist.

270.నెల్లూరు సీమంత నిర్మూల మయ్యాని నిడుగుర్లు నిర్ధూళి అయ్యానిమా

కాల్లూరి నది పెరిగి బారులయ్యాని ముల్లా సాహేబులు మునిగేరుమా

Nellore area will perish; left places will get desserted.

Kalluri river increseas and multitudes; Mulla sahebs will get submerged.

271.శతపరాధములు చేసిన వారైన శరణన్న వారిని రక్షించేరుమా

పతిత పావనుడు భానుమండలపతి భక్తుల రక్షింప వచ్చీనిమా

Even done many sins, repentence will save them.

Patitha pavana, Ruler of universe will come save devotees.

272.పాపవిదూరుడు భవరోగ వైద్యుడు తాపత్రయ హరుడు వీరుండు మా

పాపకర్ముల కున్న శాపము పోగొట్టి శరణు చొచ్చిన చింత దీర్చేరుమా

Sins eradicator, illness curer, desire destroyer Lord Hari is a Warrior.

Removes curses of sinners, and saves the followers.

273.వేదాంతవేద్యుని వద్దకు వచ్చే ఆదిదేవుని కొల్వు చేసేరుమా

నాద బిందు కళల నవనీతచోరుడు సాధుల రక్షించు చుండీనిమా

To Vedantavedya comes, and prays Adideva.

The knower of all saves holy men.

274.రామేశ్వరమునందు రణరంగ మయ్యీనిమా రష్ట్రాధిపతు లెల్ల రాలేరుమా

కామాక్షి మాతల్లి కన్నులు దెరచియు కరుణించి భక్తుల గాచీనిమా

Wars happen at Rameswaram, Heads of states will fall.

My mother Kanchi Kamakshi will open eyes, graces and saves devotees.

275.ఘోటక ముఖులెల్ల నాశనమయ్యేరు కుంజర్లు నిర్లేపు లయ్యేరుమా

ఆడమండలం వారు ఆర్తితో నుండేరు ఆరవ సీమెల్లరసి పొయ్యీనిమా

Horse men will ruin; Elephant men go baseless.

People of Ada mandalam lives with sorrow. Arava area will become weak.

276.ద్రావిడ దేశము దగ్ధమైన మీద ద్రవ్య ముండే దంత దీసేరుమా

భావజ గురుమూర్తి అనేక ద్రవ్యాలు భారి పట్నాలలో దీసేరుమా

After Dravidan country burns into ashes, total dravyam will be taken out.

The Lord will take out huge dravyams in huge towns.

277.నీతిమంతులు తరలి వచ్చిన మీదట అద్భుతంబుగ జగడ మయ్యీనిమా

నాతి సంగము నుండి గద్దలు ఆడీని నాణ్యమైన దొరలు వచ్చేరుమా

After right comes comes back, huge dispute takes place.

From the time, eagles can fly and Good leaders will emerge.

278.మకరమందున గురుడు ప్రవేశ మైతేను మతము లన్నియు గతము లయ్యీనిమా

ప్రకటముచేతను పెన్న దాటి దండు పెండ్లికొడుకు వేగ వచ్చీనిమా

When Jupiter enters Capricorn, all religions becomes past events.

On announcement, army’s bridegroom comes hurriedly crossing river Penna.

279.పర్వతేంద్రమున ఉత్పాతాలు పుట్టు పార్వతి చిరునవ్వు నవ్వినిమా

ఆశ్వయుజ మాస కృష్ణ పక్షమందు పంచాంగము లేక పొయ్యానిమా

On great hill, catastrophes happen; Goddess Parvathi smiles little.
At Ashwayuja month Krishna paksha, calender will not be there.

280.కాల పరిపక్వము జనులకు ముందర కార్తీక మాసమున కలిగినిమా

బాలచంద్రుని కాంతి కనరాక పొయ్యాని భాను కాంతి లణగి పొయ్యానిమా

Ripeness of time will be understood by people in Kartika month.
Moons light will not be seen; Suns light will diminish.

281.శేషాద్రి నరసన్న గారిని ముందర శీఘ్రముగ బిలువ నంపేరుమా

శేషాద్రి సరసయ్య అచట జేరక మునుపె జగమంత చీకటి చెందీనిమా

Urgently calls for Sesadri Narasanna first.
Before Seshadri Narasanna reaches there, whole world becomes dark.

282.బావులలోపల కూతలు పుట్టీని పట్నాలలో లక్ష్మి యేడ్చీనిమా

కావరించిన నరుల ఖండించివేసేరు కర్మనిష్ఠల గారవించేరుమా

Cries heard from pits of wells; Laxmi cries in Towns.
Ego minded are killed, Mind control is developed.

283.వారిధు లింకీని వసుధ పాడయ్యాని తారలు భువి మీద రాలీనిమా

వీరాధివీరుల వెంట బెట్టుకొని వీరవసంతుడు వచ్చీనిమా

Water dries, Earth gets spoiled. Stars fall on earth.
Along with great warriors, Veera Vasanta will come.

284.మార్గశిర శుద్ధ నవమి మొదలుకొని భువిలో బలు వింతలు ప్రబలీనిమా

మార్గశిర శుద్ధ పౌర్ణమి లోపల మగువ భారము లణగి పొయ్యీనిమా

Starting Margasira month's Suddha Navami, many miracles happen on earth.
By Margasira month's full moon, women burden will neutralize.

285.సారము దప్పి నిస్సారము లయ్యీని వారవారముల్ వింత పుట్టీనిమా

వీరవసంతుని విజయము లయ్యీని విరవిగ జనుల్ విస్తరిల్లీనిమా

Concentrated becomes diluted; by week and week happens miracles.
Victories comes to Veera Vasanta, freely people will expand.

286.భానుబింబమందు విష్ణు రూపము చూచి భక్తులు సంతుష్టు లయ్యేరుమా

పూని పౌర్ణమి నాడు అమావాస్య అయ్యీని పూల వర్షములు గురిసీనిమా

By seeing Lord Vishnu in Sun's image, devotees will feel happy.
On Pooni full moon day a new moon happens; Flowers fall in rain.

287.భువిలో చతుర్దశ భువనము లన్నియు భోగీంద్ర శయనుడు ఏలీనీమా

సావధానముగాను సామ అధ్వరముల్ సాంగమై ముందర నడచీనిమా

On earth, all the 14 worlds are ruled by Lord.
His rule will be based by Sama and Atharvana vedas.

288.సాంద్ర సింధువేద మార్గము చొప్పున సకలమైన వారు నడచేరుమా

చంద్ర సూర్యులు గ్రహపీడలు లేక చెలువ మొప్ప అప్పు డుండేరుమా

By Sandra Sindhu vedam, right people lives.
Without eclipses, Sun and moon stays peacefully.

289.పాణెము ముష్టిచెన్నయ్య కిచ్చీని పగటి చుక్కలు కానుపించీనిమా

వాణిధవుని సృష్టి వ్యర్థమైపొయ్యీని వాసుదేవుని సృష్టి ప్రబలీనిమా

Panem is given to Musti Chennaiah; Stars are seen on day.
Vanidhava’s creation will ruin; Vasudeva’s creation will survive.

290.ముండమోపులు కన్నెపడుచులు అయ్యేరు ముదముతో ముందర నడచీనిమా

ఎండ వెన్నెల రెండు ఏకమై నడచీని పుండరీకాక్షుని బొగడేరుమా

Widows will become young women; and walks happily in front.
Summer and winter will become same, all praises the Lord.

291.నెల్లూరు సీమంత నేలచెదర మయ్యీని నేల మూడువర్షాలు కురిసీనిమా

మల్లూరు నది పెరిగి గాచారు లయ్యీని మార్కాపురము వారు మునిగేరుమా

Nellore area ground shake; three rains fall every month.
Malluri River grows up and Markapuram people will get submerged.

292.నెల మూడు వర్షాలు గురిసిన మీదట నీమంబుతో నరులు నడచేరుమా

ఇలలోన ధర్మము విస్తార మయ్యీని ఇందిరేశుని యాజ్ఞ నడచీనిమా

After rains fall thrice a month, men will live with ethics.
On earth, dharma will gets established. Order of God will be followed.

293.ఆదవేని వద్ద అశ్వమేధంబులు ఆర్వేల ఆర్నూర్లు చేసేరుమా

బాదాము పక్కను బంకాపురము చెంత బంగారు గోడలు పెరిగేరుమా

Near Adaveni, Aswamedha yagas 6600 are performed.
On side of Badamu near Bankapuram, golden walls are built.

294.ఆనంద మానంద మవనిలోపల నున్న అర్ధ మంతయును దీయించేరుమా

మేదినిలో నుండు భూసురుల రప్పించి భూరి దక్షిణ దాన మిచ్చేరుమా

Alas! Alas! All the wealth from the earth is taken out.

Brahmins on total earth are called and gold is donated to them.

295.ధనములు దీయించి ధర్మములు చేయించి ధర్మరాజులు భూమి ఏలేరుమా

దాన ధర్మము లేక దాచిన ధనమంత దండిగ భక్తుల కిచ్చీనిమా

Treasures taken out, Donations are made; righteous kings rule the earth.

Found treasures are totally given to devotees heavily.

296.ఆనంద గురులకు కనకాభిషేకాలు ఆర్థితో ధర్మజుడు చెసీనిమా

ఆనందములచేత హరి కలికిరాములను ఆలాగె సంతోషపెట్టేనుమా

Exagarately with gold, prayer performed to Ananda guru by King.

Lord Hari with happiness makes Kalki Rama happy too.

297.భానుమండలపతి పాలించి జగములు భాగ్యము భక్తుల కిచ్చీనిమా

బేరి కోమట్లంత జయమున నుండేరు పెద్దలు కొందరు నుండేరుమా

The King rules worlds, giving fortune to all devotees.

Beri Komatis will live in peace, some elders too.

298.పరశురాముల శాప పరిహార మయ్యాని భాగ్యము బ్రహ్మణుల కిచ్చేనుమా

తరుచైన వజ్రాల నగలు ధరించుక తరణు లంద రనుభవించేరుమా

Curse of Parasurama gets fulfilled, Wealth given to Brahmins.

Young people wear precious diamonds with happiness.

299.పండ్రెండ్రురాసుల లోపల ముందర పద్మనాభుడు అయిదు నడిపీనిమా

చుండూరు వద్దను సుడిగాలి చేతను సుడిబడి పెధవలు చచ్చేరుమా

Of twelve signs, front five are ruled by Lord.

Cyclone at Chundur will kill fools and idiots.

300.ఏడాది మసార్ధ మైన మీదట ఏడు వారా లొక వార మయ్యేనిమా

ఏడేడు పదునాల్గు భువనము లన్నియు ఏక చక్రము గాను ఏలీనిమా

After a year and half month, seven weeks will become a week.

Seven and seven whole 14 worlds are ruled by one.

301.అరువది సంవత్సరంబుల లోపల ఆర్ధి తోడ నాల్గు నడచీనిమా

పరమేష్టి వేదంబు పనిలేక పొయ్యేని భాను సిద్ధంతము ప్రబలీనిమా

With in sixty years, by justice walk four.

Paramesti Vedam goes useless, Bhanu Siddantam will flourish.

302.ఫణిభట్లుగారికి పౌరోహిత్య మిచ్చి బహుమానములసెల్ల నిచ్చేరుమా

ఫణిరాజు పొగడగ త్రిశూల డమరము భగవంతుడు పట్టి వచ్చీనిమా

Phanibotlu is made the Priest, gifts are given plenty too.

On request of Phaniraju, with trisul & damarukam comes the God.

303.విశ్వకర్మ నిర్మాణముచేతను   వియజనగరం విస్తరిల్లీనిమా

విశ్వవ్యాపకులు వీరవసంతులు విజయనగరం దుండీనిమా

Vijayanagaram will flourish by structures of Viswakarma.

Universal dweller, Veera Vasata lives in Vijayanagaram.

304.మీనమందు గురుడు ప్రవేశమైతేను భానుతేజుడు పట్న మెక్కీనిమా

భానుమండలపతి పాలించి జగములు భాగ్యము భక్తుల కిచ్చీనిమా

When Jupiter enters Pisces, the Lord will rule the city.
Lord rules the worlds, and gives fortune to devotees.

305.వేల్పూరు వెంగళభట్టుగారిని వేడుకతో బిల్వనంపేరుమా

వేల్పులు పొగడగ కూర్మ సింహాసనము వీరవసంతుడు ఎక్కీనిమా

Velpuru Vengalabhattu is ceremonily called for.
While divines pray, Lord Veera Vasantaraya will rule sitting on Kurma Throne.

306.పింగళాబ్దముల నంగజజనకుడు మంగళస్నానము చేసీనిమా

బంగారు పూవుల రంగని పూజించి పట్టాభిషేకము లయ్యీనిమా

In Pingala year, Lord gets holy bath.
On praying Golden flowered Ranga, takes the kingship.

307.పట్టభద్రుడైన నారాయణమూర్తి భానుమండలం వెడలి వచ్చీనిమా

తిట్టు కొట్టు లేక దీవెల్ల నేలీని దేవబ్రహ్మణుల రక్షించేరుమా

The throned God, will come leaving his dwell.
Rules earth without violence; saves Deva Brahmins.

308.ఉదయగిరి మీద సంజీవి యున్నది ఉత్సాహముతోడ దెచ్చేరుమా

బదరికాశ్రమమందు నుండేటి పెద్దలు భగవద్దర్శనానికి కొచ్చేరుమా

Ambrosia is brought excitedly from hills of Udayagiri.
Holy men from Badarika Ashram come to visit God.

309.ఏనూరు కోట్ల భూమండలమంతయు నేకచక్రముగ నేలీనిమా

భూమండలమం దుద్భవ మయ్యానీ భానునంది ప్రకాశించీనిమా

Earth of Seven hundred crores is ruled single handed.
On earth it emerges. Bhanunandi will iiluminate.

310.శ్రీదేవి సతతము రామధర్మజస్వామి సేవలు పూజలు జేసేనుమా

భూదేవి ఎప్పుడు పుండరీకాక్షుని పొగుడుచు నుప్పొంగి యుండీనిమా

Along with Lady Sridevi, Ramadharmaja does prayers.
Earth always praises of him, and flourishes happily.

311.ఇందిరాపతి మంత్ర మహిమ ప్రకాశమై ఈరేడు లోక లల్లాడేనిమా

ఇందువారము శుద్ధ త్రయోదశి దివస మిష్ట మంత్రము జపము పుట్టీనిమా

Lord's power will be seen, all worlds will trouble.
On Monday Suddha Trayodashi, chanting of wish mantra is born.

312.హంబీజ దేవతా మంత్రము జపియించి ఆయుర్వృద్ధి గలిగి యుండీనిమా

హంబీజ దేవత నారాధించిన వార్ని కష్టైశ్వర్య రాసులును గలిగీనిమా

By chanting Hambeeja Devi mantra, health will stand high.
Those who worship Hambeeja Devi are blessed with happiness and wealth.

313.మంత్ర దేవత సంతోషము వల్లను మహిమీద చోద్యాలు పుట్టీనిమా

మధ్యాహ్నా కామేశ్వరు మాధవాగ్రజుని మనసు సంతోషము చేసీనిమా

By the power of mantras, miracles happen on earth.
Lord Kameshwara will make Madavagraja happy.

314.నాద బిందు కళలు నడి మింట నున్నవి ఆదిదేవుడు నందుండీనిమా

ఆదికేశవులకు అభయము లీయను ఆనంద గురుపుత్రు డొచ్చీనిమా

315.ముక్తికాంత జనుల ముద్దుబెట్టు మనుచు ముందర తావిచ్చి నిలిచీనిమా

ముక్తికాంత ముచ్చట లాడుచు ముకుందుడు ముందర రుండీనిమా

316.నూట యెనిమిది దివ్యతిరుపతి లందున మేటి వేల్పుల పూజ నడచీనిమా

కోటి బ్రహ్మణులకు నిత్యాన్న దానము కోరినట్లుగ బెట్టించేరుమా

In 108 tirupatis, prayers are performed continuously.
One crore Brahmins are given food as they wish continuously.

317.తిరువెంగలప్ప తిరునాళ్ళ సాగీని తేరు ముచ్చటగాను సాగేనుమా

విరివిగ యాగంటిలోను ఈశ్వరపూజ నరహరి బాగ చేయించేనుమా

Tiruvengalappa festival will be performed famously.
Continously Lord Eswara Pooja is done at Yaganti by Narahari.

318.అంగామణియైన ఆదిలక్ష్మిని గూడి ఆనందస్వాములు వచ్చేనిమా

అంగజజనకుడు ఆనందములచేత అంజనాద్రికి వచ్చి చేరేనుమా

Along with Adilaxmi, daimond of women, Sri Ananda swamy will come.
Lord with joy arrives at Anjanadri.

319.సేనాధిపతియైన కేశవస్వామి సేవకులను బిల్వ నంపేరుమా

శ్రీనివాసునకు దివ్యాభరణములు శ్రీఘ్రముగ బెట్టి పంపేరుమా

Commander-in-chief, Kesavaswamy calls his men.
Hurriedly will sent jewels and gold to Lord Srininvasa.

320.పాండురంగస్వామి ప్రాకార గోపురము పసిడి నీరు పొయించేరుమా

చందనము ప్రీతితో భుజంగేంద్రశయనునకు భూమి పుత్రుడు పూయించేనుమా

To the temple of Lord Pandurangaswamy, gold is coated.
Son of earth, Veera Vasantaraya will make gold coat to Pandurangaswamy temple.

321.రామధర్మజస్వామి రాజీవముఖి గూడి రాజ్యమెల్లా యేల వచ్చీనిమా

కామజజనకుడు కావేటిరంగనికి కనకాభిషేకము చేసీనిమా

Ramadharmaja as evil punisher comes to rule us.
Lord will perform holy bath of gold to Kaveti Ranga.

322.భానుమండలపతి పాలించి జగములు భక్తుల పాలింప వచ్చీనిమా

భాను ముక్కంటయ్య జుర్రుకొండగిరికి బంగారునీరు పూయిచీనిమా

Lord comes to rule the worlds and his people.
Lord will make gold coating to Jurrukonda.

323.మళయాలంలో పసులపాలకు డొకడు మర్కటమై మాటలాడీనిమా

బాలుడు ముక్కంటి జుర్రుకొండగిరికి బంగారునీరు పూయించీనిమా

A shepherd in Malayala, talks like a monkey.
Boy will coat gold water to the Mukkanti Jurrukondagiri.

324.విరూపాక్షిలో నుండు దుర్గ మాట్లాడిని వీరధర్మజ వార్త చెల్లీనిమా

తిరువళ్ళూరి వీరరాఘువస్వామికి తిరు కళ్యాణము   చేయించేరుమా

Goddess Durga of Virupaksha will speak; Prophecy of Veera Dharmaja will fulfill.

Marriage is made again to Tiruvallur Veera Raghava swamy.

325.వీరనారయణ పురము చక్కగ కట్టి వెంకటాద్రి వశము చేసేరుమా

ధారుణీదేవుల దయతోడ బాలించ ధర్మరాజు పట్ట మయ్యానిమా

Veera Narayanapuram is fabulously built and dedicated to Venkatadri.

With grace Dharuni gods, Dharmaraju get throned to rule.

326.కడగండ్లు వచ్చీని జనులకు ముందర వడగండ్ల వర్షముల్ కురిసీనిమా

వడగండ్ల దగ్గర ఆలంపూరు వద్దను వడి రాచకార్యము లయ్యానిమా

Trouble comes to people soon; Hail will fall as Rain.

Near hail at Alampur, soon kings work happen.